ఎపి మోడల్ స్కూల్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సృజన

ప్రాజెక్టుల్లో తగ్గుతున్న నీటి నిల్వలు

- ఆరు తడి పంటలకే నీరు - ఈ సారి వరి సాగు ప్రశ్నార్థకమే.. - ఉమ్మడి జిల్లాలో వర్షాభావ పరిస్థితులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉమ్మడి కర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఎగువన వర్షాలు అంతంతమాత్రమే కురవడంతో ప్రాజెక్టుల్లో నీటి చేరికలు ఆశాజనకంగా లేవు. ఉన్న నీటి నిల్వలను సైతం ఆయకట్టు పంటలకు విడుదల చేస్తుండడంతో నిల్వలు తగ్గుతున్నాయి. ఆరుతడి పంటలకు కూడా పూర్తి స్థాయిలో సాగు నీరు ఇచ్చే పరిస్థితులు కనపడడం లేదు. ఎగువన వర్షాలు కురవకపోవడం, జిల్లాలో వర్షపాతం అంతంతమాత్రంగానే నమోదు కావడంతో కరువు ఛాయలు కమ్ముకొస్తున్నాయనే భయాందోళనలో రైతులు ఉన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఈ విధంగా ఉన్నాయి. తుంగభద్ర ప్రాజెక్ట్‌లో 105 టిఎంసిలు సామర్థ్యం కాగా ప్రస్తుతం 83.4 టిఎంసిల నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 1085 క్యూసెక్యులు కాగా అవుట్ ఫ్లో 10,325 క్యూసెక్యులు హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సికి వదిలారు. అలాగే సుంకేసుల బ్యారేజ్ నీటి సామర్థ్యం 1.2 టిఎంసిలు కాగా ప్రస్తుతం 0.84 టిఎంసిలు ఉన్నాయి. ఉన్న నీటిని కేవలం కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాలకే వాడుకుంటున్నారు. గతనెలలో ఎగువన కురిసిన వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్ట్‌లోకి దాదాపు 101.6 టిఎంసిల నీరు వచ్చి చేరింది. ఉన్న నీటి నిల్వలో 49 వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. నంద్యాల జిల్లా ఆయకట్టు పంటలకు సాగు అవసరాల కోసమని పోతిరెడ్డి పాడుకు 8 వేల క్యూసెక్యులు నీటిని వదిలి దాని ద్వారా హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌కు 1,350 క్యూసెక్యులు, కెసికి 100 క్యూసెక్కుల వదిలారు. మరో 800 క్యూసెక్కుల నీటిని కల్వకుర్తి ఎత్తిపోతలకు, తెలంగాణ పవర్ ఉత్పత్తికి 31.780 క్యూసెక్కుల నీటిని వాడుకుంటున్నారు. అలాగే వెలుగోడు రిజర్వాయర్‌లో 16.9 టిఎంసిల నీటి సామర్థ్యం కాగా ప్రస్తుతం 7.1 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నాయి. దీనిలో 2190 క్యూసెక్కుల నీటిని తెలుగుగంగ ఆయకట్టుకు వాడుకోవడానికి అధికారులు వదిలారు. నేటి వరకు తెలుగుగంగకు 4 వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా అవుట్ ఫ్లో కింద 2190 క్యూసెక్కుల నీరు ఆయకట్టుకు వదిలారు. గోరుకల్లు రిజర్వాయర్ నీటి సామర్థ్యం 12.5 టిఎంసిలు కాగా ప్రస్తుతం నీటి నిల్వ 4.7 టిఎంసిలు ఉంది. ఈ రిజర్వాయర్‌కు 4 వేల క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా ఈ నీటిని ఎస్‌ఆర్‌బిసి కాల్వ ద్వారా ఆయకట్టుకు 131 క్యూసెక్కుల నీటిని వదిలారు. అలాగే అవుకు రిజర్వాయర్ నీటి సామర్థ్యం 4.1 టిఎంసిలు కాగా ప్రస్తుతం 1.2 టిఎంసిల నీటి నిల్వ ఉంది. 165 క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు వదిలారు. జిల్లాలోని ప్రాజెక్టుల్లో ప్రస్తుతం నీటి నిల్వలను జాగ్రత్తగా వాడుకోకపోతే సాగు, తాగునీటికి కష్టమేనని నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఎగువన వర్షాలు అంతంతమాత్రమే పడ్డాయని, తుంగభద్రలో పూర్తి స్థాయి నీటి నిల్వలు లేకపోవడంతో జిల్లాలో వరి సాగు కష్టంగానే ఉంటుంది. ఈ ఖరీఫ్‌లో ఈ పాటికి నీటిపారుదల కింద 80 శాతానికిపైగా వరి సాగు జరిగేది. ప్రస్తుతం నామమాత్రంగానే సాగయింది. వరి సాగు చేస్తే రైతన్న తీవ్రంగా నష్టపోయో ప్రమాదం ఉందనే హెచ్చరికలు వ్యవసాయ శాస్త్రవేత్తల నుంచి వినిపిస్తున్నాయి. ఆరుతడి పంటలకే రైతులు మొగ్గు చూపాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటి వనరులు కేవలం 10 రోజులకు ఒక్కసారి వదిలినా 70 రోజులకు పైబడి వచ్చే పరిస్థితి కనబడడం లేదనే అభిప్రాయాన్ని నీటిపారుదల అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

తుంగభద్ర డ్యాం (ఫైల్)

విద్యార్థినులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కోసిగి

భోజన విషయంలో విద్యార్థినులకు ఇబ్బందుల్లేకుండా చూస్తామని కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. 'మీ పిల్లలను హాస్టల్ నుంచి తీసుకెళ్లండి' అని పత్రికల్లో వార్తకు కలెక్టర్ స్పందించారు. మంగళవారం కోసిగిలో ఎపి మోడల్ స్కూల్‌లో ఉన్న బాలికల హాస్టల్‌ను కలెక్టర్ డాక్టర్ సృజన ఆయా శాఖల అధికారులతో కలిసి పాఠశాలను, హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. భోజన విషయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రతినెలా స్టాక్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకించి హాస్టల్‌లో ప్రతి విద్యార్థినీ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు భోజన విషయంలో ఎలాంటి ఇబ్బందులూ పడలేదని తన దృష్టికి తెచ్చారని తెలిపారు. హాస్టల్‌లో ఉన్న సమస్యలను చెప్పారని అన్నారు. ఆ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. బియ్యం సరఫరా చేసే విషయంలో సాంకేతిక లోపాలు, సమస్యలు ఉండవచ్చని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగం చేసే అధికారి బాధ్యతగా వ్యవహరించి ప్రజలతో, ఎదుటి వ్యక్తులతో ఎలా మాట్లాడాలో నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న వారి మాటలకు చాలా విలువ ఉంటుందని తెలిపారు. పూర్తి అవగాహనతో మాట్లాడాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉండకూడదని సూచించారు. ఇలా అధికారులు చేయడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. సమస్యలుంటే పత్రికల పరంగా గానీ, నేరుగా గానీ జిల్లా అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చేందుకు కలెక్టర్ తనిఖీకి వస్తారన్న సమాచారంతో హుటాహుటిన మధ్యాహ్నం సమయంలో ఓ ప్రత్యేక వాహనంలో బియ్యం తీసుకొచ్చి ఎపి మోడల్ స్కూల్‌కు సంబంధించిన బాలికల హాస్టల్‌లో పెట్టినట్లు సమాచారం. సర్వశిక్ష అభియాన్ ఎపిసి వేణుగోపాల్, తహాశీల్దార్ రుద్ర గౌడ్, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, జిసిడిఒ సునీత, ఎంఇఒ మొయినుద్దీన్ పాల్గొన్నారు.

చెరువు కట్టను తెంపిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి

- రెండోరోజుకు చేరిన రిలేదీక్షలు

ప్రజాశక్తి-గూడూరు

నాగలాపురం, పెంచికలపాడుడు గ్రామాల మధ్య ఉన్న చెరువును కాపాడుకోవడం కోసం రెండు గ్రామాల ప్రజలు చేస్తున్న రిలే దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. రెండో రోజు మంగళవారం దీక్షలను సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ ప్రారంభించారు. సిపిఎం గూడూరు మండల కార్యదర్శి జె. మోహన్ అధ్యక్షతన జరిగిన దీక్ష శిబిరానికి గూడూరు తహాశీల్దార్ శివశంకర్ నాయక్ చేరుకుని సిపిఎం నాయకులతో దీక్షలో కూర్చున్న వారితో చర్చించారు. చర్చల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ, గూడూరు సిపిఎం మండల కార్యదర్శి జె. మోహన్, నాగలాపురం టిడిపి నాయకులు జె.సురేష్‌లు ఎమ్మార్వో శివ శంకర్ నాయక్‌తో మాట్లాడారు. ఈ చెరువు శ్రీకృష్ణదేవరాల కాలంనాటిదని, దాదాపు 40 ఎకరాల 10 సెంట్లు ఈ చెరువు ఉందని, నాగలాపురం పెంచికలపాడు గ్రామ ప్రజలకు ఈ చెరువు తాగునీరు అందిస్తున్నదన్నారు. ఆయకట్టు కింద ఉన్న 60 ఎకరాలకు సాగునీరు అందిస్తుందని, అటువంటి చెరువును గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం ఎవరి అనుమతి లేకుండా చెరువు కట్టను తెంపిందన్నారు. గ్రీన్ కో కంపెనీకి 212 సర్వే నంబర్లు రైతులు లీజుకు ఇచ్చారన్నారు. ఆ సర్వే నంబరులో పనిచేసుకోకుండా గ్రీన్‌కో కంపెనీ వారు దౌర్జన్యంగా చెరువు కట్టని తెంపారని, ఆ కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలన్నారు. చెరువుకట్ట తెంపడం వలన రేపు వర్షాలు వచ్చి చెరువులోకి నీళ్లు వస్తే నీళ్లు మొత్తం పెంచికలపాడు గ్రామంలోకి వెళతాయన్నారు. పెంచికలపాడు గ్రామం నీట మునిగే ప్రమాదం ఉన్నదని అన్నారు. చెరువు కట్టను, పునరుద్ధరించి పెంచికలపాడు గ్రామ ప్రజలను రక్షించాలని, కట్టను, తూములను, కడుగుము మొత్తాన్ని పునరుద్ధరించి చెరువు సరిహద్దులు చూపి కంచే వేయాలన్నారు. లేనిపక్షంలో రెండు గ్రామాల ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. తహాశీల్దార్ స్పందిస్తూ... చెరువు కట్ట ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారి పరిధిలో ఉన్నదని,ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారితో మాట్లాడి చెరువు కట్టను పునరుద్ధరించి కంపెనీ వారిపై కేసు పెట్టిస్తానన్నారు. తూములను, కడుగొమ్మును పునరుద్ధరించి చెరువు సరిహద్దులు చూపిస్తామని హామీ ఇచ్చారన్నారు. దీక్షలో కూర్చున్నవారు నాగలాపురం సర్పంచి జె.నయోమి, ఉప సర్పంచి మీనా, నాగలాపురం గ్రామ పెద్ద గోపాల్‌రెడ్డి, బి.శీను, నాగలాపురం సిపిఎం కార్యదర్శిరవి, మద్దిలేటి, ఎల్లయ్య, పెంచికలపాడు గ్రామ సర్పంచి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచి మియా, ఎంపిటిసి మద్దిలేటి, పెంచికలపాడు గ్రామ పెద్దలు అలీఫ్, కుబేర్‌రెడ్డి, నాగలాపురం పెంచికలపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్

రూ.124 కోట్లతో ఎస్‌టిపి ప్లాంట్ ఏర్పాటు

- ఇన్‌ఛార్జీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి - కర్నూలులో కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు పట్టణంలోని జోహారాపురం దగ్గర నగరంలోని మురుగు నీటిని శుభ్రపరిచి నదిలోనికి చేరవేయుటకు దాదాపు రూ.124 కోట్లతో మురుగు నీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టిపిపి) ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రకటించారు. కర్నూలు నగరంలోని లేబర్ కాలనీ రోడ్ నంబర్ 2, వెంకటరమణ కాలనీ సమీపంలో రూ.16.93 కోట్ల వ్యయంతో నిర్మించిన కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయం , ప్రయోగశాల నూతన భవనాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, నంద్యాల ఎంపి పోచ బ్రహ్మానంద రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రెటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కలిసి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ కర్నూలు నగరపాలక సంస్థ కర్నూలు నగరంలోని లేబర్ కాలనీ 1213 చదరపు గజాల స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలికి కేటాయించారన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి పర్యవేక్షణలో సొంత నిధులను సమకూర్చుకుని పూర్తి చేశారన్నారు. భవనానికి డాక్టర్ వైఎస్ఆర్ పర్యావరణ భవనంగా నామకరణం చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య కారక వ్యర్థాల నియంత్రణలో భాగంగా చర్యలు చేపట్టిందన్నారు. ఎక్కడా కాలుష్యం లేకుండా కాలుష్య నియంత్రణ మండలి ద్వారా అనేక చర్యలు చేపడుతోందని అన్నారు. ఆధునిక టెక్నాలజీ అమలుతో కాలుష్యం తక్కువగా ఉండేలా చూడాలని, ఆ విధంగా పని చేసేలా కాలుష్య నియంత్రణ మండలి రెడ్, ఆరంజ్, వైట్, గ్రీన్ కేటగిరీ వారీగా చర్యలు చేపడుతోందని అన్నారు. నియమాలను అధిగమిస్తే వెంటనే చర్యలు చేపడుతున్నామని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే అభివద్ధిలో భాగంగా పరిశ్రమలు ఎంతో అవసరమన్నారు. ఆ పరిశ్రమలలో కాలుష్యాన్ని నియంత్రించడం ముఖ్యమైన బాధ్యత అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా ఉండటానికి కర్నూలు నగరానికి సుంకేసుల నుండి రూ.80 కోట్లతో పైప్ లైన్స్ ను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి అన్నారు. కర్నూలు నంద్యాల ఎంపీలు ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్ కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వారు పేర్కొన్నారు.కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రెటరీ శ్రీధర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ అనేది అన్ని శాఖల సహకారంతో సాధించగలమని తెలిపారు. పట్టణాలలోని సాలిడ్ వేస్ట్ నుండి ఎనర్జీని తయారు చేసుకో వచ్చుచున్నారు. ప్రస్తుత సమాజంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మేయర్ బివై.రామయ్య, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.గోవిందరాజు, జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కెవి రావు,సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, ఈఈ ముని ప్రసాద్, సిబ్బంది గణేష్, వివిధ పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన, ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్

దూపాలులో టిడిపి మేనిపెస్టోను వివరిస్తున్న గౌరు చరిత

వైసిపిని గద్దెదించుదాం : గౌరుచరిత

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో ఆరాచక పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించుదామని టిడిపి పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత కార్యకర్తలకు, ప్రజలకు సూచించారు. మంగళవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 28 వ వార్డు, దూపాడు గ్రామం లో మహాశక్తి, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె ఇంటింటికీ తిరిగి ప్రజలకు పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దూపాడు గ్రామ నాయకులు లోకేష్, నారాయణ, వినోద్, శేఖర్, సోమయ్య బలరాముడు, మణిశంకర్, పెద్దటేకూరు వెంకటప్ప, కల్లూరు మాజీ ఎంపిపి వాకటి మాధవి, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ, మండల అధ్యక్షుడు డి.రామాంజనేయులు, నాయకళ్ల మాదేష్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆకెపోగు వెంకటస్వామి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, పెద్దపాడు లోకేశ్వర్‌రెడ్డి, ధనుంజయ, ఉలిందకొండ ఇవి రమణ, కేతురు మధు, చిన్నటేకూరు రామాంజనేయులు, బీచుపల్లి, దొడ్డిపాడుబాష పాల్గొన్నారు.

తుగ్గలికి మోడల్ స్కూలు అవసరం : సిపిఎం

ప్రజాశక్తి-తుగ్గలి

మండల కేంద్రమైన తుగ్గిలిలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీ రాములు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో మోడల్ స్కూళ్లు ఉన్నప్పటికీ తుగ్గలిలో మాత్రమే మోడల్ స్కూలు లేకపోవడంతో విద్యార్థులు వేరే మోడల్ స్కూల్లో చదవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మోడల్ స్కూల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అయితే ఇక్కడ లేకపోవడం వల్ల పత్తికొండ, మద్దికేర తదితర ప్రాంతాలలో ఉన్న మోడల్ స్కూలుకు పిల్లలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏకలవ్య పాఠశాల కూడా గతంలో ప్రభుత్వం మంజూరు చేసినా ఇంతవరకు ఆ పాఠశాలను కూడా ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. దీంతో పిల్లలు ప్రక్క మండలాలకు పోయి చదవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మోడల్ స్కూల్ మంజూరు అయిందని జిల్లా అధికారులు కూడా స్థలాలు చూసినప్పటికీ ఇంతవరకు అధికారులు దానిపై నోరు మెదపడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తుగ్గలిలో మోడల్ స్కూలును, ఏకలవ్య పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

మోడల్ స్కూలులో ఉపాధ్యాయులను నియమించాలి

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రదర్శన

ప్రజాశక్తి- పత్తికొండ

ఆర్‌డిఒ ఆఫీసు ఎఒకు వినతి ఇస్తున్న విద్యార్థులు

ఎపి మోడల్ స్కూలులో ఉపాధ్యాయులు లేక చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కలెక్టర్ చొరవ చూపి ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వేడుకుంటూ వినూత్న రీతిలో ప్రదర్శన చేశారు. మంగళవారం పత్తికొండలో ఎపి మోడల్ స్కూల్ నుంచి విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కలెక్టర్ చొరవతో ఉపాధ్యాయులను నియమించాలని, తాము చదువుకుని ఉన్నతంగా ఎదగాలని నిదానంతో ర్యాలీగా వచ్చి ఆర్‌డిఒ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి వినోద్, మాజీ ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు సురేంద్ర మాట్లాడుతూ ఎపి మోడల్ స్కూల్లో ఆరు నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులు సుమారుగా 1000 మంది విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. జువాలజీ , బాటనీ, మ్యాథమెటిక్స్, ఇంగ్లీష్, మరిన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేరని అన్నారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో చదువుకోవడానికి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతూ పరీక్షలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని ,భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. పలుమార్లు ఎపి మోడల్ స్కూల్లో సమస్యలు ఉన్నాయని, ఉన్నతాధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అడ్మినిస్ట్రేట్ అధికారి సతీష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకులు అబ్దుల్లా, రవి, వినోద్ విద్యార్థులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులపై సమీక్ష

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో 15వ ఆర్థిక సంఘం నిధులు, నాడు నేడు పనులపై ఎంఇలు పివి శేష సాయి, ఎంఎండి షాకీర్ హుస్సేన్‌ల సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనిలోనాణ్యత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, నాణ్యతలేని పక్షంలో రికవరీ పెట్టాలన్నారు.చేసిన పనులకు వెంటనే కొలతలు తీసి బిల్లులు చేయాలని సూచించారు.డిఎలు రాజశేఖర్, గోపాలకృష్ణమూర్తి ,రవి ప్రకాష్ నాయుడు, గిరి రాజ్, నరేష్, ఎఇలు జనార్ధన్, దినేష్ కుమార్ పాల్గొన్నారు.

సింగరయ్య ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి-సి బెళగల్

పోలకల్ లోని సింగరయ్య స్వామి ఆలయంలో 384వ జాతర సందర్భంగా ఆలయ ధర్మకర్తలు భక్తులకు ఉచిత అన్నదానం చేపట్టారు. మంగళవారం వసంతోత్సవ వేడుకలు ఉన్నాయని, అందరూ పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

గెలుపే లక్ష్యంగా తెలుగు యువత కష్టపడాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు బి టి నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కర్నూలు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గాల్లో టిడిపి విజయమే లక్ష్యంగా తెలుగు యువత కష్టపడి పని చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బి టి నాయుడు కోరారు. మంగళవారం కర్నూలు జిల్లా తెలుగుయువత కమిటీ రాష్ట్ర తెలుగుయువత కమిటీ సభ్యులు, నియోజకవర్గం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశం జిల్లా తెలుగుయువత అధ్యక్షులు ఎస్.అబ్బాస్ అధ్యక్షతన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిటి. నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు తెలుగుయువత నాయకులు నడుం బిగించాలన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గములతో పాటు ఒక పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి పార్టీ అదినేత చంద్రబాబునాయుడుకు గిప్టుగా ఇచ్చేందుకు నాయకులు ఇప్పటి నుండే వ్యూహాలు రచించుకొని పార్టీ అభ్యర్థుల విజయం కోసం సిద్ధంకావాలన్నారు. నేటి యువకులే రేపటి దేశ నాయకులని, గతంలో తెలుగుయువతలో పనిచేసిన వారెందరో పార్టీలో ఉన్నతమైన స్థానాలను అదిరోహించారన్నారు. ఈ సైకో జగన్‌మోహన్‌రెడ్డి వల్ల రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువకులను మద్యం, డ్రగ్స్, వంటి మత్తుపదార్థాలకు బానిసలుగా తయారు చేశారన్నారు. నాలుగేళ్ల 3 నెలల పాలనలో కనీసం ప్రెస్ ముందుకు వచ్చి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపిలు, 9 మంది రాజ్యసభ సభ్యులు, 50 మంది మండలి సభ్యుల బలం కలిగిన జగన్ ఒక పిరికి ముఖ్యమంత్రి అని, దేశానికి రాష్ట్రపతి అయ్యే అవకావశం ఉన్న వెంకయ్యనాయుడును అడ్డుకున్నారన్నారు. తన స్వార్థం కోసం ప్రతి నెల ఢిల్లీకి వెళ్లి ప్రధాని కాళ్లుమొక్కి కేసుల మాఫీకోసం పడరాని పాట్లు పడుతున్నారని ఆరోపించారు. తెలుగుయువత నాయకులు పి.దివాకర్‌రెడ్డి, పిజి.గోపీనాథ్, సోమిశెట్టి నవీన్, కె.వంశీధర్‌రెడ్డి, బత్తినలోకనాథ్, కె.వెంకటేశ్వర్లు, రావూరి రవికుమార్, యు.సురేన్‌నాయుడు, ప్రతాప్‌రెడ్డి, పెరపోగు రాజు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు బిటి.నాయుడు

పేదల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్‌ఖాన్

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పేదల ఆర్థికాభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను భారీ ఎత్తున అమలు చేస్తున్నారని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ. హాఫీజ్‌ఖాన్ అన్నారు. మంగళవారం గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం 45వ వార్డ్ 118వ సచివాలయం పరిధిలో ఉన్న అజ్మొద్దీన్ నగర్ వీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వీధిలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధితోనే పేదల బతుకులు మారుతాయని చెప్పారు. 45వ వార్డ్ వైసిపి నాయకులు ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ మెంబర్ ప్రభుదాస్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ సితార ఇర్ఫాన్, జమ్మన్న, భాస్కర్ రెడ్డి, షైక్, ఖాదర్ బాషా, సాదిక్, జోషి రాజ్ ,చందు, రామకృష్ణ, శాఖర్వాలి, ఖుద్దుస్, ప్రేమ ,అబ్దుల్లా, అంజి, భరత్, నందు, మహేష్, ఇమ్రాన్, ఇమామ్, బాషా, పార్టీ ముఖ్యనాయకులు, వార్డు కన్వీనర్లు పాల్గొన్నారు.

టిడిపితోనే ప్రజా సమస్యల పరిష్కారం

టిడిపి కర్నూలు ఇంచార్జి టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని 9 వ వార్డులోని గౌలి వీధి, పింజరి వీధిలో ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. మహిళలు, వృద్దులు, యువతతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తారని అన్నారు. పరిశ్రమలు, ఫార్మా కంపెనీలు వస్తే ఇక్కడి ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని భరోసా ఇచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ ఫార్మా కంపెనీలు తెచ్చేందుకు ఇప్పటి నుండే ఒక ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు. ప్రజలు అన్నీ ఆలోచించి సరైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. కర్నూలు ప్రజలకు మేలు చేసేందుకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు భరత్ తెలిపారు. అనంతరం గౌరిగోపాల్ హాస్పిటల్ లో ఉచితంగా చేయిస్తున్న వైద్య పరీక్షల కరపత్రాలు అందించారు. టిటిడి నేతలు శేషగిరి శెట్టి, సముద్రాల శ్రీధర్, చేపల రమేష్, శ్రీనివాసులు, రమేష్‌రావ్, ఫరత్, రాజేశ్వరమ్మ, వెంకటరమణ, పాల్గొన్నారు.

వైసిపి ప్రజా సంక్షేమ ప్రభుత్వం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

నవరత్నాల పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తూ ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా నిలిపారని ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని హనుమాన్ నగర్ 42వ వార్డు మసా మసీదు ప్రాంతంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. దీనిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్ని కుట్రలు పన్నినా 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలో తాగునీటి ఎద్దడి రాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రూ.10 కోట్లతో బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు బండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ నియాజ్ అహ్మద్, స్టేట్ డైరెక్టర్ రేణుక, అన్ను, మార్కెట్ యార్డు ఛైర్మన్ మజార్ అహ్మద్, వైస్ ఛైర్మన్ తిమ్మప్ప, వార్డు ఇన్‌ఛార్జీ నాగరాజ్, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, కౌన్సిలర్ లోకేశ్వరి, సురేష్, ఎగ్బాల్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎంఎంజి.గౌస్, రామలింగేశ్వర యాదవ్, ఫయాజ్, చిన్న ఈరన్న, శ్రీలక్ష్మి, లక్ష్మీనారాయణ, వీరాంజి, సీనా, వెంకటేష్, బికె.లక్ష్మన్న, శంకర్, నాగ, లాల్ బాష, రహీం, మలేకర్, గోవిందు పాల్గొన్నారు.

సామాజిక అంతరాలపై దృష్టి పెడతారా..?

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు

సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్ బాబు

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలో దళితులపై కొనసాగుతున్న అంటరానితనం, సామాజిక అసమానతలపై పాలకవర్గాలు, అధికారులు దృష్టి పెట్టి పరిష్కరించాలని, లేకపోతే దళిత, గిరిజన, ప్రజాతంత్ర శక్తులను కూడగట్టి ప్రతిఘటిస్తామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు హెచ్చరించారు. మంగళవారం కౌతాళంలోని రైతు సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షులు హెచ్.చిన్న మారయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా నాయకులు రాజా రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోనే అంటరానితనం జరిలంగా ఉన్న రెండో జిల్లాగా కర్నూలు ఉందని తెలిపారు. కర్నూలు జిల్లాలో కౌతాళం, కోసిగి మండలాలు మొదటి, రెండు స్థానాలను ఆక్రమిస్తున్నాయన్నారు. ఇప్పటికీ ఈ ప్రాంతాల్లో దళితులను రచ్చబండలపై కూర్చోనివ్వరని, క్షవరం చేయకుండా, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగిస్తున్నారని తెలిపారు. అధికారులు గుర్తించి అంటరానితనాన్ని నిర్మూలించకపోతే, కలిసి వచ్చే ప్రజాతంత్ర శక్తులందరినీ కూడగట్టి ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు బంటకుంట తాయప్ప, మండల కార్యదర్శి మల్లనహట్టి తాయప్ప, మండల నాయకులు వీరేష్, భాస్కర్, చంద్రప్ప, రాగప్ప, కృష్ణ, హనుమేష్, పంపన్న, ఈరన్న, హనుమంతు, చిన్న ఈరన్న, ఆదాం, మరో 40 మంది పాల్గొన్నారు.

బదిలీ ఎంఇఒకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

వినోద్ కుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మండలంలో గత పదేళ్లుగా ఎంఇఒగా పని చేస్తూ ఇటీవల బదిలీపై కర్నూలుకు వెళ్లిన కె.వినోద్ కుమార్‌కు మండల ఉపాధ్యాలందరూ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు, సన్మానం నిర్వహించారు. మంగళవారం గోనెగండ్లలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల సన్మాన కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపిడిఒ నాగేష్, మండల విద్యాశాఖ అధికారులు రామాంజనేయులు, నీలకంఠ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వినోద్ కుమార్ మండలంలో దశాబ్ద కాలం పాటు పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. అనంతరం మండలం ఉపాధ్యాయులందరూ వినోద్ కుమార్ దంపతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అలాగే నూతన ఎంఇఒలకు స్వాగతం పలికారు. చంద్రపాల్, నరసింహులు, బతుకన్న, రహంతుల్లా, వి.రాముడు, వెంకటేశ్వర్లు, మన్సూర్, ఎల్లప్ప, నాగేశ్వరావు, కెసి.నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యపై రోడ్డెక్కిన రైతులు

- సరఫరా లేక పంటలు ఎండుతున్నాయని ఆవేదన - తహశీల్దార్, ఎస్ఐ, చొరవతో ధర్నా విరమణ

ప్రజాశక్తి - మంత్రాలయం

ధర్నా నిర్వహిస్తున్న రైతులు

విద్యుత్ సరఫరాపై రైతులు రోడ్డెక్కారు. విద్యుత్ సరఫరా లేక వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మంత్రాలయం మండలం మంచాల, చెట్నిహల్లి, కలుదేవకుంట, నందవరం మండలం నదీ కైరవాడి, ఇబ్రహీంపట్నం కొట్టాల రైతులు సుమారు వంద మంది స్థానిక సబ్ స్టేషన్ ఎదుట ఉన్న రోడ్డుపై బైఠాయించారు. సుమారు 45 నిమిషాల పాటు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అంటూ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న 9 గంటల ఉచిత విద్యుత్ సక్రమంగా ఇవ్వడం లేదని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పంటలు ఎండిపోయి బీటలు బారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తుంగభద్ర నదిలో కొంత నీరు చేరిందని, పంటలను రక్షించుకుందామంటే విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వకుండా దోబూచులాడుతున్నారని తెలిపారు. విద్యుత్ కోతల వల్ల మోటార్లు కాలి పోతున్నాయని, ఈ సమస్య సూగూరు, రచ్చుమర్రి, ఇబ్రహీంపట్నం గ్రామాల రైతులకు ఎందుకు లేదని ప్రశ్నించారు. రైతులకు ఆత్మహత్యలే శరణ్యమంటూ వాపోయారు. విద్యుత్ ఎడిఇ, ఎఇలు సమాధానం చెప్పేవరకు కదలబోమంటూ భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ వేణు గోపాల్ రాజు సంఘటన స్థలానికి చేరుకుని రైతుల గోడు విన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పైస్థాయి నుంచి ఈ సమస్య ఉందని తెలిపారు. రైతుల సమస్యను వినతిపత్రం ద్వారా ఎస్ఐ వేణుగోపాల్ రాజు సమక్షంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌కు అందజేశారు. సమస్యను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యుత్ సరఫరాపై రైతుల మధ్య రగడ

- సమస్యను సానుకూలంగా మార్చిన ప్రదీప్ రెడ్డి

విద్యుత్ సరఫరా లేక వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చేసిన రైతులకు మరో సమస్య ఏర్పడింది. సబ్ స్టేషన్ అధికారులతో ముందుగా తమ గ్రామానికి విద్యుత్ సరఫరా చేయాలని అటు నదీ కైరవాడి, ఇబ్రహీంపట్నం కొట్టాల రైతులు, ఇటు చెట్నిహల్లి, మంచాల రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వాదనకు దిగారు. విద్యుత్ అధికారులు చేసేదేమీ లేక విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి సబ్ స్టేషన్ వద్దకు చేరుకుని రైతులతో మాట్లాడారు. చెరో 4 గంటల చొప్పున విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆపరేటర్‌ను ఆదేశించారు. ఇక చెట్నిహల్లి స్కీం ద్వారా రైతులు నీటిని వాడుకోవాలని సూచించి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు.

విద్యుత్ సరఫరాలో రైతులకు సమ న్యాయం

విద్యుత్ సరఫరా విషయంలో అన్ని గ్రామాల రైతులకు సమ న్యాయం చేస్తామని విద్యుత్ శాఖ ఎఇ గోవిందు తెలిపారు. విద్యుత్ కోతలపై స్థానిక సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించిన నేపథ్యంలో ఆయన స్పందించారు. మంచాల, చెట్నిహల్లి, మాధవరం, రచ్చుమర్రి, సూగూరు, కలుదేవకుంట, నదీ కైరవాడి, గంగవరం, ఇబ్రహింపురం గ్రామాలకు 2.30 గంటల చొప్పున విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు.

రైతులతో మాట్లాడుతున్న ప్రదీప్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, డీఎస్పీ

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కురువ రాఘవేంద్ర (35)తో మరో వ్యక్తి గోవిందు (25) మృతి చెందారు. మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్ రాజు వివరాల మేరకు... నందవరం మండలం ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కురవ రాఘవేంద్ర మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బోయ గోవిందుతో కలిసి మాధవరం నుంచి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. మంత్రాలయం సమీపంలోని గోశాల వద్ద రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అదే సమయంలో కోసిగిలోని మోడల్ స్కూల్‌ను పరిశీలించి ఆ మార్గంలో మంత్రాలయం మీదుగా వస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య వేర్వేరుగా సంఘటనా స్థలంలో మృతదేహాలను పరిశీలించి, మృతుల బంధువులను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు, మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు, ఎఎస్ఐ ఆనంద్ రెడ్డి వివరాలను సేకరించి కేసు నమోదు చేసుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ రాఘవేంద్ర కోసిగిలో విధులు నిర్వహించే వారని, అతడికి భార్య శివమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అలాగే బోయ గోవిందుకు భార్య ఉన్నారు.

టిడిపితోనే మహిళ ఆర్థికాభివృద్ధి

- టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ

హాలహర్వి : రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ తెలిపారు. మంగళవారం హాలహర్విలో సుజాతమ్మ ఆధ్వర్యంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ', మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి టిడిపి విధానాలను తెలిపే కరపత్రాలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడారు. ప్రతి మహిళకూ ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికీ సంవత్సరానికి రూ.15000 చొప్పున అందజేస్తామని తెలిపారు. నాయకులు కృష్ణమ నాయుడు మాట్లాడుతూ... ప్రతి కుటుంబానికీ మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాఘవేంద్ర రెడ్డి, సర్పంచి మల్లికార్జున, వెంకటేశ్వర రెడ్డి, పాల్ రెడ్డి, హరి రెడ్డి, శ్రీధర్, ఎల్లప్ప పాల్గొన్నారు.

ఎర్రబాడు విఆర్ఎ మృతి

గోనెగండ్ల : మండలంలోని ఎర్రబాడు గ్రామంలో విఆర్ఎగా పని చేస్తున్న కేశన్న మంగళవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే తహశీల్దార్ వేణుగోపాల్, విఆర్ఓ వెంకటేశ్వర రెడ్డితో కలిసి కేశన్న ఇంటికి చేరుకున్నారు. కేశన్న మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయంగా అంత్యక్రియలకు రూ.25 వేలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) మండల కమిటీ తరపున నాయకులు కేశన్న భార్యకు రూ.2 వేల ఆర్థిక సహాయం అందజేశారు. విఆర్ఎల సంఘం నాయకులు రంగన్న, నబీ సాహెబ్, రామాంజనేయులు, హనుమంతు, దస్తగిరి, బడేసాబ్, టి.రంగన్న పాల్గొన్నారు.

నేడు తెర్నేకల్‌కు మంత్రి రాక

దేవనకొండ : మండలంలోని తెర్నేకల్‌కు బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ రానున్నట్లు జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుమాంబ, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెర్నేకల్ గ్రామానికి ముఖ్య అతిథులుగా మంత్రి గుమ్మనూరు జయరామ్, దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు, వైసిపి ఇన్‌ఛార్జీ నారాయణస్వామి హాజరవుతారని తెలిపారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

- నిద్రలోకి జారుకున్న ప్రజా ప్రతినిధి - విలేకరులపై చిందులేసిన సర్పంచి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దానమ్మ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. పంచాయతీలో ప్రజలు ఎందుర్కొంటున్న విద్యుత్, ఉపాధి, మొక్కల సంరక్షణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచుల ఎదుట వారి వెంట తెచ్చుకున్న సమాచారాన్ని చదివి వినిపించారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ ఒక్క అధికారీ సమావేశం దృష్టికి తీసుకు రాలేదు. మండలంలో, మండల కేంద్రంలో చిన్నారులు, మధ్య వయస్కులు జ్వరంతో బాధపడుతున్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎవరూ స్పందించకపోవడం విచారకరం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, వాటిని పరిష్కరించేలా సమావేశాలు ఉండాలి. నామమాత్రంగా నిర్వహించడం ఎందుకని ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. పాండవగల్ పెద్ద చెరువు సమస్యను పరిష్కరించాలని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం తహశీల్దార్ సమాధానం ఇస్తూ... కోర్టులో పిటిషన్ వేశామని, కోర్టు సూచనల మేరకు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నీరు పరిశుభ్రంగా ఉండేలా, గ్రామంలో ట్యాంకుల ద్వారా మంచినీటిని అందించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. గత మూడు సర్వసభ్య సమావేశాల నుంచి సమస్యలను అధికారుల ముందు పెట్టినా పరిష్కరించలేదని మండిపడ్డారు. పెద్దహరివాణం పిహెచ్‌సిలో కాన్పులు జరగడం లేదని సర్పంచి రాము నిలదీశారు. పిహెచ్‌సిలో సిబ్బంది కూడా ఎప్పుడంటే అప్పుడు వచ్చి, వెళ్లి పోతున్నారని, కనీసం నెలకు ఐదు కాన్పులు కూడా జరగడం లేదని అధికారులను నిలదీశారు. ఒకపక్క మండల సమావేశం జరుగుతుంటే హనవాల్ ఎంపిటిసి మెల్లగా నిద్రలో జారుకున్నారు. నెట్టెకల్ సర్పంచి రామాంజి గ్రామంలో జగనన్న లే అవుట్లపై ఇష్టమొచ్చినట్లు వార్తలు రాస్తున్నారని విలేకరిపై చిందులేశారు. ఎంపిడిఒ గీతావాణి కలుగజేసుకొని జగనన్న లేఅవుట్లపై సమాధానం ఇచ్చారు. కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. మైనర్ ఇరిగేషన్ శాఖ, ఐసిడిఎస్, ఆర్ అండ్ బి, ట్రాన్స్‌కో అధికారులు, ఐకెపి తదితర మండల శాఖ అధికారులు హాజరు కాలేదు. తహశీల్దార్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

కునుకు తీస్తున్న ఓ ప్రజాప్రతినిధి

విద్యార్థుల ఫీజు ఎక్కడ కంస మామ

- రోడ్డెక్కిన విద్యార్థులు

ప్రజాశక్తి-ఆలూరు

'విద్యార్థుల ఫీజులు ఎక్కడ కంస మామ' అంటూ ఆలూరులో విద్యార్థులు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రోడ్డెక్కారు. మంగళవారం ఆలూరులోని అంబేద్కర్ కూడలిలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య, ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అంతకుముందు విద్యార్థులతో అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరయిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ విడుదల చేయాలని కోరారు. టిడిపి ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వగా జగన్ ప్రభుత్వం 10.97 లక్షల మంది విద్యార్థులకు కుదించడం దుర్మార్గమని విమర్శించారు. విద్యా దీవెనను విద్యార్థుల దగాగా మార్చారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చేది గోరంత ప్రచారం కొండంత అని మండిపడ్డారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య మాట్లాడుతూ... నాణ్యమైన విద్యలో నీతి అయోగ్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం చంద్రబాబు నాయుడు హయాంలో 3వ స్థానంలో ఉన్న రాష్ట్రం జగన్మోహన్ రెడ్డి హయాంలో 19వ స్థానానికి దిగజారిందని తెలిపారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆలూరు తాలూకా అధ్యక్షులు తలారి సిద్ధప్ప, ఉపాధ్యక్షులు రవితేజ, మండల అధ్యక్షులు రాఘవేంద్ర, మండల నాయకులు వివేక్, వినయ్, జితేంద్ర, కేదార్, అఖిల్, ఈర్షద్, చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సుజాతమ్మ

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

ఎండుతున్న పంటలు...

- విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

ప్రజాశక్తి - హొళగుంద

విద్యుత్ సక్రమంగా లేక నీరందక పంటలు ఎండుతున్నాయని రైతులు వాపోయారు. మంగళవారం రైతులు విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు సింధువాళ్లం కృష్ణ, ఉపాధ్యక్షులు కాకి సీతప్ప మాట్లాడారు. మండలంలో విద్యుత్ అధికారులు బోరుబావులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నారని తెలిపారు. రైతులకు ఆత్మహత్య శరణమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వారంలో మూడు రోజులు రాత్రి, పగలు తేడా లేకుండా విద్యుత్ కోతలు విధించడంతో అంతరాయం ఏర్పడిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు భారీగా పెంచారని చెప్పారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని విమర్శించారు. రాత్రి సమయంలో చిన్న పిల్లలు, వృద్ధులు దోమల కాటుకు గురై ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. రైతులు పండించిన పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్‌కు అంతరాయం కలిగితే రైతులకు ఆత్మహత్యలే శరణమని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

సమాజ సేవలో మెగా ఫాన్స్

ప్రజాశక్తి - కౌతాళం

సమాజ సేవలో మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ ఎప్పుడూ ముందుంటారని అఖిల భారత చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం చిరంజీవి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు, రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రక్తదానం, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి, సామాజిక కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉంటామన్నారు. మెడికల్ ఆఫీసర్ శిరీష, మెగా అభిమానులు సంపత్, దావుద్, మహబూబ్, చిన్న, ఆకాష్, ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం...

- ఎస్ఎస్ ట్యాంకు మరమ్మతులపై విచారణ చేపట్టాలి
- టిడిపి సీనియర్ నాయకుల సందర్శన

ప్రజాశక్తి - ఆదోని

పట్టణ ప్రజలకు తాగునీరందించే బసాపురం ఎస్ఎస్ ట్యాంకు కుంగిపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వమే కారణమని టిడిపి నాయకులు విమర్శించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వెంటనే నిర్మాణ పనులు చేయాలని కోరారు. మంగళవారం బసాపురం ఎస్ఎస్ ట్యాంకును సందర్శించి కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, పెద్ద మసీదు కమిటీ ఛైర్మన్ సౌదీ రావుఫ్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, మాజీ వైస్ ఛైర్మన్ ఫక్రుద్దీన్ మాట్లాడారు. మూడేళ్ల నుంచి ఈ సమస్య ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. పట్టణంలోని 2.5 కోట్ల జనాభా ఎస్ఎస్ ట్యాంకుపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. నీటిని నిల్వ చేసుకునే పరిస్థితిలో ఎస్ఎస్ ట్యాంకు లేదని తెలిపారు. గత 15 ఏళ్లు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోనే మున్సిపల్ కౌన్సిల్ పాలన చేసిందని, ఎందుకు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేదని ప్రశ్నించారు. బ్రిటీష్ కాలంలో నిర్మించిన రాంజల చెరువు ఇప్పటికీ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ఎస్ఎస్ ట్యాంకు 20 ఏళ్లకే నాణ్యత లేకుండా పోయిందని తెలిపారు. నిర్మాణ సమయంలోనే పనులు నాణ్యతగా జరగలేదని అప్పట్లోనే నిర్మాణంపై అనేక అపోహలు, ఆరోపణలు వచ్చాయని చెప్పారు. 2005 ఎన్నికైన కౌన్సిల్ దీనిపై ప్రత్యేక కమిటీ 2008లో వేసిందని తెలిపారు. కమిటీ ఇచ్చిన నివేదిక బయటకు రాలేదని, అప్పట్లో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారడంతో ఎస్-ఎస్ ట్యాంక్ నిర్మాణంలో జరిగిన నాణ్యత లోపంపై ఎలాంటి చర్చ లేకుండా, ఎలాంటి విచారణ లేకుండా ఫైళ్లను మూసివేశారని చెప్పారు. త్వరలోనే ఈ సమస్యపై జిల్లా అధికారులను కలిసి విన్నవిస్తామని తెలిపారు. టిడిపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, నారాయణపురం షేక్షావలీ, కారుమంచి, మద్దికెర రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, మైనార్టీ నాయకులు సాధిక్ వలీ ఉన్నారు.

ఎస్ఎస్ ట్యాంకును సందర్శిస్తున్న నాయకులు

కార్మికుల సంక్షేమ బాధ్యత కమిషనర్‌దే

- సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సంక్షేమ బాధ్యత కమిషనర్ తీసుకోవాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి.రాముడు, ఎఐటియుసి తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, ఐఎఫ్‌టియు తాలూకా కార్యదర్శి కె.ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికులతో ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు ఏళ్ల తరబడి పని చేస్తున్నా పిఎఫ్, ఈఎస్ఐ సొమ్ముకు భద్రత లేకుండా పోయిందన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికులకు పిఎఫ్ నెంబర్ కేటాయించడం లేదని, జాయినింగ్ రిపోర్టు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఈఎస్ఐ ఆస్పత్రిలో కేవలం ట్యాబ్‌లెట్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. ఏదైనా అనారోగ్యంతో మృతి చెందితే కార్మికుల అంత్యక్రియలకు కూడా డబ్బులు ఇవ్వడం లేదన్నారు. మరణించిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడం లేదని తెలిపారు. 8 మంది కార్మికులు మృతి చెందారని, వైసిపి ప్రభుత్వంలో మృతుల కుటుంబాలు రోడ్డు పాలయ్యాయని వాపోయారు. కార్మికులకు సాధారణ, మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. వీరి భద్రతను కమిషనర్ చూసుకోవాలన్నారు. కార్మిక సంఘ నాయకులు ఎస్.రాజు, యు.వీరేష్, నాగరాజు, బి.ఎల్లప్ప, కె.ప్రతాప్, కె.ఇస్మాయిల్, బి.కేశన్న, ఏసు, మునీంద్ర, రవి, జయరాజ్, రాజు, లక్ష్మన్న, డ్రైవర్ వీరేష్, కిరణ్, అల్లాబకాష్, రంగన్న పాల్గొన్నారు.

కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మీనాక్షినాయుడును కలిసిన గెలిచిన వార్డు మెంబర్లు

రాష్ట్రంలో అధికార మార్పు తథ్యం

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ప్రజాశక్తి - ఆదోని

వైసిపి పాలన పట్ల ప్రజలు విసిగి వేసారి పోయారని, రాష్ట్రంలో అధికార మార్పు తథ్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. మండలంలోని పెద్దతుంబలం, బసాపురం వార్డు మెంబర్ల ఎన్నికల్లో టిడిపి బలపరిచిన జ్యోతమ్మ, బుడగజంగాల అంజనయ్య విజయం సాధించడంతో మంగళవారం ఆదోనిలోని నివాసంలో మీనాక్షి నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. విజయానికి కృషి చేసిన రెండు గ్రామాల ఓటర్లకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో కూడా టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ఎల్ఎల్‌సి మాజీ ఛైర్మన్ రామస్వామి, సత్యన్న, ఆరెకల్ రామకృష్ణ, రమణ, రుద్రయ్య, పరుశ, సుధాకర్, అన్వర్ బాష, షరీఫ్, నాగరాజ్, రామ్ రెడ్డి, వీరేష్, బసవరాజు, శ్రీదేవి, కాశీమయ్య, నర్సా, గౌస్, ఎల్లప్ప పాల్గొన్నారు.

విద్యార్థులను కెజిబివిలో చేర్పిస్తున్న అధికారులు

పేద విద్యార్థులకు ఎంపిడిఒ చేయూత

- దగ్గరుండి కెజిబివిలో చేర్పించిన అధికారులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పేద విద్యార్థులు ఉన్నత చదువుకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న తరుణంలో ఎంపిడిఒ గీతావాణి చేయూతనందించారు. మండలంలోని పెద్దహరివాణం గ్రామానికి చెందిన రేణుక, కవిత పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించారు. ఉన్నత చదువులకు వెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులతో సతమవుతమవుతూ వారి అమ్మమ్మ ఇంట్లో ఉంటూ కాలం గడుపుతున్నారు. ఎంపిడిఒ గీతవాణిని కలిశారు. వారి ఆర్థిక స్తోమతను ఎంపిడిఒ గీతావాణికి వివరించారు. ఎలాగైనా ఉన్నత చదువులకు కెజిబివిలో సీట్లు ఇప్పించాలని కోరారు. ఆలస్యం చేయకుండా ఎంఇఒలు శివరాములు, శ్రీనివాసులకు సమాచారం అందించారు. ఎలాగైనా కెజిబివిలో విద్యార్థులకు సీట్లు వచ్చేలా చూడాలని ఎంపిడిఒ గీతావాణి సూచించారు. మంగళవారం ఎంపిడిఒ గీతావాణి, ఎంఇఒలు శివరాములు, శ్రీనివాసులు, సిఆర్‌పి హుసేనప్ప కెజిబివిలో చేర్పించారు. అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలోనూ 'గడపగడపకు'లో అదే గ్రామానికి చెందిన విద్యార్థిని చదువుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఇంట్లో వారు సహకరించడం లేదని ఎంపిడిఒ గీతావాణికి తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆస్పరి కెజిబివిలో సీటు ఇప్పించడమే కాకుండా, దగ్గరుండి కలెక్టర్ సృజన కూడా ఆ విద్యార్థి చదువుకు భరోసా కల్పించారు. మండల స్థాయి అధికారులు తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడిఒ గీతావాణి, అప్పటి ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి ఆ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు

- వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఉప్పర కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి జెసిఎస్ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బిఆర్.బసిరెడ్డి మాట్లాడారు. సచివాలయ కన్వనర్లకు రూ.2 లక్షలు, గృహ సారథులకు రూ.లక్ష చొప్పున బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉండి లబ్ధి పొందని వారిని గుర్తించాలని చెప్పారు. వారికి లబ్ధి చేకూరే విధంగా చూడాలని తెలిపారు.

In the court of the Hon'ble Junior Civil Judge, Kalyanadurgam
I.A.No:451/2022 in O.S.No:273/2022
Between:
B.Dhanunjaya ...petitioner/Plaintiff
V/S
K.Giri @ K.Giriyappa ...Respondent/Defendent
Notice to Respondent/Defendent
To
K.Giri @ K.Giriyappa S/o K.Thippe Swamy
R/at D.No:9-123, Sowbhagya Theater Road, Gareeb Nagar, Kalyanadurgam, Ananthapuramu District.
Now R/at Pathikonda Village, & Mandal, Kurnool Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 29/08/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.టి.రామాంజినేయులు, పిటీషనర్ తరుపు వకీలు,
కళ్యాణదుర్గం సెల్:9441720206

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S NO. 20/ 2022
యన్.రాజరత్నం. ...వాది
-Vs-
పేరుమల్ల వెంకటేశ్వర్లు. ...ప్రతివాది
ప్రతివాదికి దావా సమన్లు
పేరుమల్ల వెంకటేశ్వర్లు తండ్రి పి.క్రిష్ణుడు, స్కూలు అసిస్టెంట్, ఇంటి నెం. 5-1-14-3, మమతానగర్, కల్లూరు ఎస్టేట్, కర్నూలు.
పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 1,50,000/- లు, ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 24-8-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
S.Iqbal Basha,
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రాజెక్టుల్లో తగ్గుతున్న నీటి నిల్వలు

- ఆరు తడి పంటలకే నీరు
- ఈ ఏడాది వరి సాగు ప్రశ్నార్థకమే..
- ఉమ్మడి జిల్లాల్లో వర్షభావ పరిస్థితులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఎగువన వర్షాలు అంతంతమాత్రమే కురవడంతో ప్రాజెక్టుల్లో నీటి చేరికలు ఆశాజనకంగా లేవు. ఉన్న నీటి నిల్వలను సైతం ఆయకట్టు పంటలకు విడుదల చేస్తుండడంతో నిల్వలు తగుతున్నాయి. అయితే ఆరు తడి పంటలకు కూడా పూర్తి స్థాయిలో సాగు నీరు ఇచ్చే పరిస్థితులు కనపడడం లేదు. ఎగువన వర్షాలు పడకపోవడం, జిల్లాలో అంతంత మాత్రమే వర్షపాతం నమోదు కావడంతో కరువు ఛాయలు కమ్ముకొస్తున్నాయనే భయందోళనలో రైతులు ఉన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోని ఆయా ప్రాజెక్టులలో నీటి నిల్వలు ఈ విధంగా ఉన్నాయి. తుంగభద్ర ప్రాజెక్ట్‌లో 105 టిఎంసిలు సామర్థ్యం కాగా ప్రస్తుతం 83.4 టిఎంసిలు నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 1085 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 10,325 క్యూసెక్కులు హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సికి వదిలారు. అలాగే సుంకేసుల బ్యారేజ్ నీటి సామర్థ్యం 1.2 టిఎంసి కాగా ప్రస్తుతం 0.84 టిఎంసిలు ఉన్నాయి. ఉన్న నీటిని కేవలం కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకుంటున్నారు. గత నెలలో ఎగువన కురిసిన వర్షాల వలన

శ్రీశైల జలాశయం (ఫైల్)

శ్రీశైలం ప్రాజెక్ట్‌లోకి దాదాపు 101.6 టిఎంసిల నీరు వచ్చి చేరింది. ఉన్న నీటి నిల్వలో 49 వేల క్యూసెక్కుల నీటిని కిందకు వదులుతున్నారు. అందులో నంద్యాల జిల్లా ఆయకట్టు పంటలకు సాగు అవసరాల కోసమని నీటిని పోతిరెడ్డి పాడుకు 8 వేల క్యూసెక్కులు నీటిని వదిలి దాని ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్‌కు 1,350 క్యూసెక్కులు, కెసికి 100 క్యూసెక్కుల వదిలారు. మరో 800 క్యూసెక్కుల నీటిని కల్వకుర్తి ఎత్తిపోతలకు, తెలంగాణ పవర్ ఉత్పత్తికి 31.780 క్యూసెక్కుల నీటిని వాడుకుంటున్నారు. అలాగే వెలుగోడు రిజర్వాయర్‌లో 16.9 టిఎంసిల నీటి సామర్థ్యం కాగా ప్రస్తుతం 7.1 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నాయి. దీనిలో 2190 క్యూసెక్కుల నీటిని తెలుగు గంగ ఆయకట్టుకు వాడుకోవడానికి అధికారులు వదిలారు. నేటి వరకు తెలుగుగంగకు 4 వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా అవుట్ ఫ్లో కింద 2190 క్యూసెక్కుల నీరు ఆయకట్టుకు వదిలారు. గోరుకల్లు రిజర్వాయర్ నీటి సామర్థ్యం 12.5 టిఎంసిలు కాగా ప్రస్తుతం నీటి నిల్వ 4.7 టిఎంసిలు ఉంది. ఈ రిజర్వాయర్‌కు 4 వేలు క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తుండగా ఈ నీటిని ఎస్ఆర్‌బిసి కాల్వ ద్వారా ఆయకట్టుకు 131 క్యూసెక్కుల నీటిని వదిలారు. అలాగే అవుకు రిజర్వాయర్ నీటి సామర్థ్యం 4.1 టిఎంసిలు కాగా ప్రస్తుతం 1.2 టిఎంసిల నీటి నిల్వ ఉంది. అందులో 165 క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు వదిలారు. జిల్లాలోని ప్రాజెక్ట్‌లలో ప్రస్తుతం నీటి నిల్వలను జాగ్రత్తగా వాడుకోకపోతే సాగు, తాగు నీటికి కష్టమేనని నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఎగువన వర్షాలు అంతంత మాత్రమే పడ్డాయని, తుంగభద్రలో పూర్తి స్థాయి నీటి నిల్వలు లేకపోవడంతో జిల్లాలో వరి సాగు కష్టంగానే ఉంటుంది. ఈ ఖరీఫ్‌లో ఈ పాటికి నీటిపారుదల కింద 80 శాతం పైన వరి సాగు జరిగేది. ప్రస్తుతం నామ మాత్రంగానే సాగయింది. వరి సాగు చేస్తే రైతన్న తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వ్యవసాయ శాస్త్రవేత్తల నుండి వినిపిస్తున్నాయి. ఆరుతడి పంటలకే రైతులు మొగ్గు చూపాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లలో ఉన్న నీటి వనరులు కేవలం 10 రోజులకు ఒక్కసారి వదిలినా 70 రోజులు పై బడి వచ్చే పరిస్థితి కనబడటం లేదనే అభిప్రాయాన్ని నీటిపారుదల అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

సోలార్ పవర్ ప్రాజెక్ట్‌కు

నేడు వర్చువల్ విధానంలో సిఎం శంకుస్థాపన

- ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని జూనుంతల, పిక్కిళ్లపల్లి తండా, మారేమడుగుల గ్రామాల పరిధిలో ఏర్పాటు చేస్తున్న సోలార్ పవర్ ప్రాజెక్టుకు నేడు వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంఖుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు వద్ద శంకుస్థాపన ఏర్పాటు పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ఉదయం 11 గంటలకు వర్చువల్ విధానంలో భూమి పూజ చేసే సందర్భంగా జయింట్ కలెక్టర్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పైలాన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు వస్తున్న సందర్భంగా వారికి కావాల్సిన ఏర్పాట్లపై స్థానిక రెవిన్యూ అధికారులతో చర్చించారు. 2300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ సోలార్ పవర్ ప్రాజెక్ట్ గ్రీన్ కో కంపెనీచే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుండడంతో అన్ని ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో అవుకు తహశీల్దార్ శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 'గిడుగు' జయంతి వారోత్సవాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గిడుగు రామ్మూర్తి జయంతి వారోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి నిర్వహించాలని అధికార భాషా సంఘం ఆంధ్రప్రదేశ్ అధికారిక భాషాభివృద్ధి ప్రాధికార సంస్థలు తీర్మానించాయని జిల్లా విద్యాధికారి కె.సుధాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి వారోత్సవాలను నేటి నుండి ఈ నెల 29 వరకు నిర్వహించాలని తెలిపారు. ఉప విద్యాశాఖాధికారి, ఎంఇఒ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు భాషపై ప్రత్యేకశ్రద్ధ కనబరుస్తున్న అధికారులు, సిబ్బందిని ఎంపిక చేసి సత్కరించాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని ఉప విద్యాశాఖాధికారులు, ఎంఇఒలు, పాఠశాలల హెచ్‌ఎంలు తెలుగు భాషకు సంబంధించిన పోటీ కార్యక్రమాలు నిర్వహించి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు, ప్రశంసా పత్రాలతో సత్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

నేటి నుండి విద్యార్థి సంగ్రామ బైక్ యాత్ర

- జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

జిల్లా విద్యారంగ అభివృద్ధి కోసం డోన్ నుంచి నియోజకవర్గ కేంద్రాల మీదుగా నంద్యాల వరకు ఈ నెల 23 నుండి 29వ తేదీ వరకూ విద్యార్థి సంగ్రామ బైక్ యాత్ర చేపడుతున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్కా కుమార్ తెలిపారు. బైక్ యాత్రను విద్యార్థులంతా కలిసి జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కాలేజ్‌లో రమేష్ రెడ్డితో కలిసి ఆయన యాత్ర పోస్టర్, కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బైక్ యాత్ర డోన్‌లో ప్రారంభమై నియోజకవర్గ కేంద్రాల మీదుగా 25వ తేదీ నందికొట్కూరుకు చేరుకుంటుందని తెలిపారు. నియోజవర్గ విద్యార్థులు అందరూ కలిసి యాత్రను జయప్రదం చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. నాడు-నేడు అమలు చేసి సొంత భవనాలు నిర్మించాలని చెప్పారు. జీవో 77ను రద్దు చేసి, పీజీ విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన అమలు చేయాలి కోరారు. జీవో 35 రద్దు చేసి, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో 100 శాతం ఎయిడ్ అమలు చెయ్యాలన్నారు. డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఎంచుకొనే స్వతంత్రత ఇవ్వాలని, ఫండ్ ఇవ్వాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్, ఫార్మసీ, లా కళాశాలను ఏర్పాటు చెయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలన్నారు. మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. బైక్‌యాత్ర ఈ నెల 29వ తేదీ నంద్యాలకు చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు ప్రశాంత్, భాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

బైక్ యాత్ర పోస్టర్, కరపత్రం విడుదల చేస్తున్న రమేష్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆరోగ్యశ్రీ సేవలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు కేవలం 18 శాతం మాత్రమే వస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యాధికారులు పని చేసి కనీసం 50 శాతం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే వ్యాధులన్నీ ఎన్రోల్ చేయాలన్నారు. రోగులకు ఆరోగ్యశ్రీ ఆర్థిక ప్రయోజనం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు లక్ష్యాలు సాధించాలన్నారు. పిహెచ్ పరిధిలో ప్రతిరోజూ ప్రసవాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతమంది వెళ్తున్నారు, ప్రైవేట్ ఆస్పత్రులకు ఎంతమంది వెళ్తున్నారనే అంశాలపై ఆరా తీసి రోజువారి నివేదికలు పంపించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. నాడు-నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంతో పాటు ఆరోగ్య సిబ్బంది కొరత లేకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్య మిత్రలు, డిఎంహెచ్వో, జిహెచ్ సూపరింటెంట్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సమన్వయం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలను

విస్తృతంగా తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జప్రుళ్ల, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

25న విజయవాడలో జాతీయ సదస్సు

- జయప్రదం చేయండి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల

రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగం సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహరిస్తున్న తీరుపై ఈ నెల 25న విజయవాడలోనిమాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 'నిరుద్యోగం-పరిష్కార మార్గాలు' అంశంపై జాతీయ సదస్సు ఏపి రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ఎస్.శివ తెలిపారు. ఈ సదస్సులో ప్రతి ఒక్క నిరుద్యోగి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటు గద్దలయిన అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి హెూదా ఇవ్వకుండా ప్రజల నోట్లో మట్టి కొట్టారన్నారు. విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కుపై చావు కబురు చల్లగా చెప్పినట్టు పార్లమెంటులో సాధ్యం కాదన్నారన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో పాదయాత్రలో రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తానని చెప్పి ఇంతవరకు ఏ పోస్టులూ భర్తీ చేయలేదన్నారు. కేవలం వాలంటీర్ల పోస్టులతోనే సరిపెట్టి ఇవే ఉద్యోగాలని యువతను మభ్యపెడుతున్నాడని అన్నారు. ఇంతవరకు ఒక్క డీఎస్సీ, గ్రూప్స్ నోటిఫికేషన్, కొత్త జాబ్ క్యాలెండర్ లేదన్నారు. వదిలిన ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు ప్రిలిమ్స్ పాసైన వారికి ఇంతవరకు ఈవెంట్స్ నిర్వహించలేదన్నారు. రాష్ట్రంలోని యువత నిరుత్సాహంతో ఉద్యోగాలు రావన్న భ్రమలోకి వచ్చేశారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యపై ఈ నెల 25న విజయవాడలో జరిగే జాతీయ సదస్సుకు డివైఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు రహీం, శాసనమండలి సభ్యులు ఐ.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. సదస్సు జయప్రదానికి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులు మేధావులు అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంకట చిరు, నాయకులు చక్రి, మార్క్ స్టీవెన్, అఖిల్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు లక్ష్మన్, శివ

బషీర్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న తాపీ కార్మికుల సంఘం నాయకులు

తాపీ కార్మికుడికి రూ. 15 వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణానికి చెందిన తాపీ కార్మికుడు బషీర్‌కు ఆళ్లగడ్డ తాపీ కార్మిక సంక్షేమ సంఘం తరపున రూ. 15 వేలు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. రోజువారి క్రమంగా విధులకు వెళ్లిన తాపీ కార్మికుడు బషీర్ ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగింది. దీంతో బషీర్‌కు ఆళ్లగడ్డ మండలంలోని తాపీ కార్మికులంతా అండగా నిలిచి ఆర్థికసాయం అందజేశారు. దీంతో బషీర్ ఆళ్లగడ్డ తాపీ కార్మిక సంక్షేమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిన్న హుస్సేన్ వలి, ఉపాధ్యక్షుడు కంబగిరి, కోశాధికారి శీను, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో తెలంగాణ నీటి దోపిడీని అడ్డుకోండి

- రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి

ప్రజాశక్తి - మహానంది : రాయలసీమలోనే ఉన్న శ్రీశైలం ప్రాజెక్టులోకి నీళ్లు రాగానే విద్యుత్ ఉత్పత్తి పేరుతో తెలంగాణ చేస్తున్న దోపిడీని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని గాజులపల్లె గ్రామంలో పెద్దమ్మ అరుగు వద్ద రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమ రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి విడుదలపై ద్వంద్వ ప్రకటనలు సరి కాదన్నారు. రైతులను మోసం చేస్తే జగన్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించ్చారు. నీళ్లు, నిధులు, నియామకాలలో రాయలసీమకు సమాన వాటా కావాలంటూ ప్రజల్లో చైతన్యం కోసం 8 జిల్లాల్లో రాయలసీమ రచ్చబండ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ దండోరా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగశేషు, గోపవరం ఎంపిటీసీ రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ కృపానందం, ఎంఆర్‌పిఎస్ శ్రీశైలం అధ్యక్షులు పి. మధు, గాజులపల్లి ఖాదర్ వలి, షాంసిర్, డాక్టర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

2023 విద్యా సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్-కం-మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు జిల్లాలో 8వ తరగతి చదువుచున్న విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.సుధాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 3న జిల్లాలోని రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు వెబ్సైటు www.bse.ap.gov.in లేదా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మహానంది

గ్రామాల్లో గడప గడపకు జగనన్న పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి క్రేన్‌సాయంతో భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తిమ్మాపురంలోని గ్రామ సచివాలయాన్ని, సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవరం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ నాగభూపాల్ రెడ్డి, తహశీల్దార్ జనార్దన్ శెట్టి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, ఎంపీడీవో శివ నాగజ్యోతి, ఎఒ నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, భూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి, మహానంది దేవస్థానం చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ స్వరూప, వైసిపి నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైయస్సార్ నగర్‌లో 138వ రోజు వార్డు ఇంచార్జ్ టీవీ రమణ, కౌన్సిలర్ సావిత్రమ్మ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వెంటనే అక్కడే ఉన్న అధికారులకు తెలిపి పరిష్కరించారు అనంతరం లబ్ధిదారులకు కరపత్రాలను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ మబ్బున్నిసా, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, వైసిపి నాయకులు అంకాలయ్య, బాబురావు, నరసింహారావు శెట్టి, తిరుపతయ్య, జాకీర్ హుస్సేన్, అన్వర్ భాష, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పుల్లమ్మ, వెంకటస్వామి శెట్టి, ఆచారి, రాము, ఉమాకాంతయ్య, బాబు, చిరు, సోమశేఖర్, శివ, గోరే, ముర్తుజా, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తెచ్చిన పోలీసులు

చలో విజయవాడకు వెళ్లకుండా అరెస్టులు చేయడం దుర్మార్గం : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల : మునిసిపాలిటీలలోని పర్మినెంట్, ఇంజనీరింగ్, పారిశుధ్య, క్లాప్ డ్రైవర్స్, వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకూడదంటూ టూ టౌన్ పోలీసులు మంగళవారం నోటీసులు అందజేశారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్‌తోపాటు ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కృష్ణయ్య, మౌలాలి, బీబీ, నాగేంద్రప్రసాద్‌లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులు రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాట మరిచి నేడు అవే సమస్యలను పరిష్కరించాలని కోరితే అరెస్టులు ఎక్కడికక్కడ చేయడం దుర్మార్గమని అన్నారు. నిజంగా మున్సిపల్ కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వారు ఎదుర్కొంటున్న సమస్యలను, పడుతున్న బాధలను అర్థం చేసుకొని పరిష్కారం చేయాలని కోరారు. లేకుంటే రాబోయే కాలంలో నిరవధిక సమ్మెకైనా మున్సిపల్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

టిడిపి పాలనలోనే మహిళల అభివృద్ధి : బిసి ఇందిర

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి పాలనలోనే మహిళల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతిమణి బిసి ఇందిరా పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెరువుపల్లె గ్రామంలో రెండవ రోజు ఆమె 'మహాశక్తి' ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికలలో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలపై రోజురోజుకు దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అందరి జీవితాలు మెరుగుపడేలా ఆదర్శవంతంగా పరిపాలన సాగిస్తారని తెలిపారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి, టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య, రమేష్ యాదవ్, మహిళలు పాల్గొన్నారు.

టిడిపి పథకాలను మహిళలకు వివరిస్తున్న బిసి ఇందిర

మెరిట్ స్కాలర్ షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని పసుపల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బయో స్టాట్ ఇండియా లిమిటెడ్ పురుగు మందుల కంపెనీ ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్‌లను మంగళవారం పాఠశాలలో పంపిణీ చేశారు. రీజనల్ మేనేజర్ వరప్రసాద్ ,సేల్స్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో పది మంది విద్యార్థులకు రూ.2500 చొప్పున అందజేశారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్నాల జనార్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మూల మోహన్ బాబు గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, పవన్ ఫెస్టి సైడ్స్ అధినేత బింగిమళ్ళ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - రుద్రవరం : గ్రామ సచివాలయాలలో సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో మధుసూదనరెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలం లోని కోటకొండ, యల్లావత్తుల గ్రామాల సచివాలయాలను ఆయన తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. కోటకొండ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రంలో నమోదు చేసే విధానాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు షాహినూర్, పాములేటి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

దూరవిద్య ద్వారా ఎస్ఎస్‌సి, ఇంటర్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : దూరవిద్య ద్వారా పదో తరగతి, ఇంటర్ చదివేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. పదవ తరగతి చదువుతూ ఫెయిల్ అయిన విద్యార్థులు, పరీక్షలు రాసి పాస్ అయిన తర్వాత ఆర్థిక స్తోమత లేక ఇంటి వద్ద ఇతర పనులకు వెళ్తున్న విద్యార్థినీ విద్యార్థులు దూరవిద్య ద్వారా ఇంటర్‌లో చేరేందుకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం కల్పించిందని తెలిపారు. **పాణ్యం :** పదవ తరగతి తరువాత ఆర్థిక స్తోమత లేక కుటుంబ సభ్యుల సహకారం లేక చదువు మధ్యలో మానేసిన వారికి ప్రభుత్వం దూరవిద్యా విధానంలో ఇంటర్ పూర్తి చేసేందుకు అవకాశం కల్పించిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పివి రామన్ తెలిపారు. ఈ నెల చివరి వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

గుండెపోటుతో 108 వాహన డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : 108లో వాహన పైలట్‌గా 10 సంవత్సరాలుగా పని చేస్తున్న డ్రైవర్ మురళి మోహన్ (41) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. పట్టణంలోని రామలక్ష్మి కొట్టాలకు చెందిన మురళీమోహన్ విధులు నిర్వహించుకుని రాత్రి ఇంటికి వచ్చి భోజనం చేసిన తర్వాత గుండెలో నొప్పిగా ఉందని కుప్పకూలిపోయాడు. దీంతో కుటుంబీకులు మురళీమోహన్‌ను వెంటనే ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విషయం తెలిసిన 108 యూనియన్ సభ్యులు, ఏఈఎంఎస్ కంపెనీ వారు మురళీమోహన్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియలు నిమిత్తం రూ. 20 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు.

ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్ళగడ్డ : స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి తెలుగు సినీపరిశ్రమలో అశేష ప్రేక్షకాభిమానాన్ని సంపాదించిన మెగాస్టార్ చిరంజీవి 68వ పుట్టిన రోజు వేడుకలను జనసేన తాలూకా నాయకులు మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఆళ్ళగడ్డ చిరంజీవి యువత అధ్యక్షులు రాచంశెట్టి చిన్న పెద్దయ్య, మెగా అభిమాని మైలారు శ్రీరాములు, ఆళ్ళగడ్డ జనసేన తాలూకా నాయకులు మైలేరి మల్లయ్య ముఖ్యఅతిథిగా మెగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మెగా అభిమానులు వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, మద్దిలేటి యాదవ్, వేణు, లోకేష్, రవి, శీను, కేశవ, నరసింహ యాదవ్, కొండలరావు, సురేంద్ర, బాల నరేష్, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం లాభదాయకం

ప్రజాశక్తి - రుద్రవరం : లాభదాయకమైన గొర్రెల పెంపకం చేపట్టాలని ప్యాపిలి గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో రుద్రవరం పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ గిడ్డయ్య, పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకంలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో ప్యాపిలి పశువైద్యాధికారి జానకి, ఆలమూరు, గోవిందపల్లె పశువైద్యాధికారులు నాగ ప్రసన్న, శ్రీనివాసులు, దస్తగిరి, పలు గ్రామాల గొర్రెల పెంపకందారులు, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమ రస్తా భూములను జెసి పరిశీలన

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండల పరిధిలోని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ రస్తా కోసం భూమిని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ గ్రామాల ప్రజలు వచ్చే విధంగా పరిశ్రమ వారు చర్యలు తీసుకోవాలన్నారు. రాంకో సిమెంట్ పరిశ్రమ వారు నాయన పల్లె గ్రామం సమీపంలో మైనింగ్ క్వారీ నుండి రాయిని మెటీరియల్‌ను తరలిస్తున్నారని ప్రజలు ఇబ్బంది కలిగేలా రోడ్లపై తీసుకొని వెళుతున్నారని ఈ సందర్భంగా విలేకరులు ప్రస్తావించగా రాంకో సిమెంట్ పరిశ్రమ పైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ధోని ఆల్ ఫ్రెండ్ నివేదిక ఇవ్వాలని జెసి పేర్కొన్నారు. సిమెంట్ పరిశ్రమ వారు రహదారులను వినియోగిస్తే జీవో నెంబర్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షణా పనిచేస్తున్న సిబ్బంది

సమగ్ర శిక్షణ సిబ్బందికి రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - పగిడ్యాల

విద్యాశాఖలో సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న సిబ్బందికి రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్షణలో పనిచేసిన సిబ్బంది ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక యం ఆర్ సి భవనం ఆవరణలో మధ్యాహ్న భోజనం విరామంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడారు. ఏ ఎస్ఎస్ఏ ఈఎఫ్ జేఏసీ పిలుపుమేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో రెగ్యులర్ చేయాలని నిరసన తెలిపడం జరిగిందన్నారు. ఎంఐఎస్‌సిఓ కోఆర్డినేటర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, మెసెంజర్, సి ఆర్ ఎంట్రీ, ఐ ఈ ఆర్ పి ఎస్, కేజీబీ వి, సి ఆర్‌టిఎస్‌లను తక్షణమే రెగ్యులర్ చేయాలని వారు కోరారు. విద్యాశాఖలో ఎన్నో ఏళ్లగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

రూరల్ సిఐని కలిసిన వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన విజయ భాస్కర్ ను జిల్లా వైసిపి సెల్ అధ్యక్షులు సగినెల రమణ, వైసిపి నాయకులు మంగళవారం కలిసి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.రాజు, ఇనాయతుల్లా, బూసి గౌడ్, మల్యాల శంకరయ్య,భాస్కర్ లు పాల్గొన్నారు.

ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేయాలి

- మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన ప్రజా ప్రతినిధులు
- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపిపి మండ్ల మల్లేశ్వరి
- పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరగాలి : జడ్పిటిసి పుల్యాల దివ్య

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి పుల్యాల దివ్య

ప్రజాశక్తి - పగిడ్యాల

అధికారుల దృష్టి వచ్చి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలి అని ఎంపిపి మండ్ల మల్లేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మండ్ల మల్లేశ్వరి మాట్లాడుతూ గ్రామాలలో దోమల వృద్ధి అధికంగా ఉందని దోమల నివారణకు ఫాగింగ్ మిషన్‌తో నివారణ చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు ఆమె సూచించారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు పంపించాలని ఆమె ఎంపీడీవోను కోరారు. జడ్పిటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా అమలయ్యేలే పరిశీలించవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని అన్నారు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా దృష్టి సారించాలని సూచించారు. ప్రాతకోట గ్రామం ఎస్సీ కాలనీలో జి ఎల్ఆర్ఎస్ ట్యాంక్ శిథిలం కావడంతో నీటి కొరత ఏర్పడుతోందని, సమస్యను పరిష్కరించాలని, జగనన్న గృహాల బిల్లులు త్వరగా మంజూరు చేయాలని కోఆప్షన్ సభ్యులు అస్లాం బాష సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీడీవో మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి మెజార్టీ సభ్యులు పూర్తిస్థాయిలో హాజరు కావడం లేదని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి సమావేశానికి హాజరైనప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయ న్నారు. **కెసి కెనాల్‌కు రెండు రోజులే నీరు:** కెసి కెనాల్‌కు రెండు లేదా మూడు రోజులే నీరు వస్తుందని కెసి కెనాల్ ఏఈ నరేష్ మండల సర్వసభ్య సమావేశంలో తెలిపారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి రెండు మూడు రోజులే నీళ్లు వస్తాయని ఆయన తెలిపారు. దీంతో రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రెండు రోజుల తర్వాత నీళ్లు వదలరా అని సభలో ప్రశ్నించగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నీళ వదిలే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ కోటేశ్వరమ్మ ఎంఈఓ సుభాన్, ఈ ఓ ఆర్ డి నాగేంద్రయ్య, ఎఓ జ్యోతి కుమార్, పి ఆర్ ఏ ఈ వెంకటేశ్వర్లు, ఏపిఎం శ్రీనివాసులు, ఈసీ అశోక్, హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, కేసీ కెనాల్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సిఐటియు

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి - బేతంచర్ల

అంగన్వాడి వర్కర్స్‌కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.సేబా రాణి కోరారు. మంగళవారం నాడు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని బేతంచర్లలో ఆయన స్వగృహం నందు అంగన్వాడి వర్కర్లు కలిసి అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు సహకరించాలని ఆర్థిక మంత్రికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జి శేబారాణి మాట్లాడుతూ 2019 సంవత్సరం ప్రజాసంకల్ప యాత్రలో అంగన్వాడీలను కచ్చితంగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని, ఇంతవరకు అంగన్వాడీల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయకపోగా పని భారం మోపడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇచ్చి కనీస వేతన చట్టం తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్, వేతనంలో సగం సౌకర్యం కల్పించాలని, అంగన్వాడి పిల్లలకి యూనిఫామ్ ప్రభుత్వం అమలు చేయాలని అందుకు మంత్రి సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. మంత్రి బుగ్గన స్పందిస్తూ అంగన్వాడిలా న్యాయమైన సమస్యలను పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు మండల కార్యదర్శి ఎన్ కె నాగలక్ష్మి, అధ్యక్షురాలు గుల్జార్బి, విజయలక్ష్మి, శ్రీదేవి, రాధమ్మ,రమణమ్మ, లక్ష్మీదేవి, అనూష, మేరీ, రమాదేవి, కళావతి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - బేతంచర్ల

ఆటో లారీ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బేతంచెర్ల పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ మద్దిలేటి స్వామి అధ్యక్షతన బేతంచెర్ల మండల ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం జరిగింది . ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 21 ద్వారా ఆర్టిఏ చలానా ఫీజులు, జరిమానాలు,రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచడమే గాక అప్పుడున్న త్రైమాసిక పన్నుపై అదనంగా 30 శాతం పెంచడం వల్ల రవాణా రంగంపై వేల కోట్ల రూపాయలు అదనపు భారం పడిందన్నారు. ఈ భారాలు భరించలేక తక్కువ వేతనాలు చాలక కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని ప్రభుత్వాలు ఆదుకోలేకపోగా ఓలా, ఉబర్, రాపిడ్ లాంటి సంస్థలకు ఈ అనుమతులు ఇవ్వడం దారుణం అన్నారు. తక్షణమే రవాణా రంగ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, 50 సంవత్స రాలు దాటిన వారికి నెలకు రూ.6000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, ఈ చలానా విధానాన్ని ఉపసంహరిం చుకోవాలని, హైవేలపై రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలని, లైసెన్సు ఉన్న ప్రతి డ్రైవర్లందరికీ వాహన మిత్ర పథకం వర్తింపజేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్లు సి తిరుమలేశు, వెంకటసుబ్బయ్య, తిమ్మరాజు, దినేష్, బొంబాయి సాహెబ్, శేషాద్రి, సూరి, కరిముల్లా, భాస్కర్, సురేంద్ర, జేబేదుల్లా, మహేష్, అంజి,పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

జిపిఎస్ ఆమోదయోగ్యం కాదు : యుటిఎఫ్

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ప్యాపిలి

జిపిఎస్ విధానం ఆమోదయోగ్యం కాదని యుటిఎఫ్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత జిపిఎస్ అనే కొత్త విధానాన్ని తీసుకురావడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మభ్య పెట్టడమేన న్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ తప్ప వేరే ప్రత్యామ్నాయ విధానాన్ని అంగీకరించేదిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు చంద్రమోహన్, సర్వజ్ఞమూర్తి, రాజ కుల్లాయప్ప, మండల కార్య దర్శులు రాజన్న,మధు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆత్మకూరు

సెప్టెంబర్ 9 తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సెక్రెటరీ వెంకట నాగ శ్రీనివాసులు అన్నారు. మంగళ వారం ఆత్మకూరు పట్టణంలోని కోర్టు ఆవరణంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీ కాగల కేసులను గుర్తించి కక్ష దారులతో మాట్లాడి రాజీమార్గాన కేసులు పరిష్కా రం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియే షన్ అధ్యక్షుడు కేశవరెడ్డి కోర్టు బిల్డింగ్ సమస్యలను జడ్జి దృష్టికి తీసుకొచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు జూనియర్ సివిల్ జడ్జి తేజ సాయి, డిఎస్పి శ్రీనివా సులు, ఏజీపీ సుధాకర్‌రెడ్డి, ఏపిపి బాబు రాజేంద్ర ప్రసాద్, సిఐ నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం : ఎమ్మెల్యే

ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భవన నిర్మాణ కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడం ఎంతో సంతృప్తి నిచ్చిందని, పేదలకల సాకారమైందని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే వైయస్సార్ నగర్‌లో కేటాయించిన స్థలాల్లో భవన నిర్మాణ కార్మికులకు 13 కుటుంబాలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఇళ్లపట్టాలను అందజే సేందుకు తాము సంకల్పిస్తే టిడిపి నాయకులు కేసులు వేసి వారి కలను సహకారం కాకుండా అడ్డుకున్నా.. సమస్యలన్నిటినీ అధిగమించి ఇటీవల 15 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి, నేడు 13 మందికి ఇళ్ల పట్టాలను అందజేశామన్నారు. త్వరలో మరో 12 మందికి ఇళ్ల పట్టాలను అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావళి, మాజీ కౌన్సిలర్లు అనీల్ అమత రాజ్, జాకీర్ హుస్సేన్, వైసిపి నాయకులు దేవ నగర్ భాష ,సాయిరాం రెడ్డి, కారు రవికుమార్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా పెద్ద పుల్లారెడ్డి బాధ్యతలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్

నందికొట్కూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెద్ద పుల్లారెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెద్ద పుల్లారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పెద్ద పుల్లారెడ్డిని నందికొట్కూర్ మున్సిపల్ చైర్మన్ దాస్ సుధాకర్ రెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వ శివ రామకృష్ణారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ జబ్బర్ , మిడుతూరు మండల జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాగ తులసి రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉస్మాన్, చెరుకు చెర్ల వైసిపి నాయకులు దాసి కృష్ణారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, మిడుతూరు వైస్ ఎంపీపీ నబి రసూల్, చౌట్కూర్ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ మనపాడు అశోక్, లాలు ప్రసాద్, వైసీపీ నాయకులు రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ ఎఫ్ ఐ నాయకులు

విద్యార్థి బస్సు సర్వీసులను పెంచాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని గ్రామీణ ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థి, విద్యార్థులకు విద్యార్థి బస్సు సర్వీసులను పెంచాలని ఆత్మకూరు మండల కార్యదర్శి కే దినేష్ కుమార్ అధ్యక్షుడు పి ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని దూర ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడానికి వస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి బస్సు సర్వీసులను పెంచి విద్యార్థులకు సరైన సమయానికి విద్యార్థి బస్సు నడపాలని కోరారు. గతంలో నడిపిన విద్యార్థి బస్ సర్వీసులను ఇప్పుడు కూడా అదే విధంగా నడపాలని వారు అన్నారు. అనంతరం ఆత్మకూరు డిపో మేనేజర్‌కి సమస్య లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లింగేష్, సాయి, దిలీప్, గగంగాధర్, తదిరులు పాల్గొన్నారు.

దూరవిద్యలో ప్రవేశాలు

ప్రజాశక్తి - పాములపాడు

విద్యార్థులు కుటుంబ సమస్యలు ఆర్థిక ఇబ్బందుల వలన ఇంటర్ చదవలేని విద్యార్థులు దూర విద్య సద్వినియం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రెగ్యులర్‌గా కాలేజీకి వెళ్లలేని, చదువు ఆపేసిన విద్యార్థులు దూరవిద్య సద్వినియెగం చేసుకోవాల న్నారు. అడ్మిషన్లకు ఈ నెల 30 వరకు గడువు ఉదన్నారు. **బండి ఆత్మకూర్:** దూరవిద్య ద్వారా ఇంటర్ చదివేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ నారాయణ తెలిపారు. ఈనెల 30వ వరకు ఇంటర్మీడియట్‌లో చేరేందుకు అవకా శం ఉందని సద్వినియోగంచేసుకోవాలన్నారు.

వర్షం కురవాలని ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - చాగలమర్రి

బోనాలు తీసుకెళుతున్న మహిళలు

మండలంలోని చిన్నబోధనం గ్రామంలో వర్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం నాడు మహిళలు బోనాలు వండుకొని గ్రామ దేవతలైన చౌడమ్మ, మైసురమ్మలకు పూజలు చేశారు. మహిళలంతా కలిసి వర్షం కురవాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. నెల రోజుల నుంచి వర్షం పడక లేకపోవడంతో విత్తనాలు వేయాలంటే ఇబ్బందిగా ఉందని మహిళలు బోనాలతో గ్రామోత్సవంగా వెళ్ళి చౌడమ్మ,మైసూరమ్మ,పోతురాజులకు బోనాలు సమర్పించి వర్షాలు కురిసి సుభిక్షంగా ఉండాలంటూ వేడుకున్నారు. అనంతరం వరుణ యాగ పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మస్తాన్ రెడ్డి, నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి, శివలింగారెడ్డి, నర్సింహారెడ్డి,యమా నర్సింహారెడ్డి, వెంకట రమణారెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో వైభవంగా స్వాతి వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన అహోబిల క్షేత్రం - స్వాతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిలం పుణ్యక్షేత్రంలో నరసింహా స్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా మంగళవారం విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. దిగువ అహోబిలంలో రంగ మంటపంలో ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలన్ సుదర్శన హోమం నిర్వహించారు. ఎగువలో స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. దిగువలో జరిగిన స్వాతి వేడుకల్లో శాసనసభ్యులు గంగుల బిజేంద్ర రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నవ నరసింహ క్షేత్రాలను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. చాతుర్మాస్య దీక్ష సందర్భంగా అహోబిలంలో బస చేసిన పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి మాలోల నరసింహా స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, గంగుల సుదర్శన్ రెడ్డి, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని రవ్వలకొండ సమీపంలో ఉన్న చెంచులక్ష్మి పావన నరసింహ స్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆలయ అర్చకులు పావన నరసింహమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

ప్రజా తీర్పును స్వాగతిస్తాం

- కోట కందుకూరు నుంచే వైసిపికి పతనం ప్రారంభం
- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

తాలూకాలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, ప్రజల కోసం మరింత కసిగా పని చేస్తామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అధికారులు, వాలంటీర్ల, పోలీసు అధికారులను అడ్డం పెట్టుకొని గెలుపు కోసం వైసిపి నాయకులు ప్రయత్నం చేశారని కోట కందుకూరు సర్పంచ్ ఉప ఎన్నిక విషయంలో స్పష్టమైందన్నారు. కోట కందుకూరు ఉప ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు స్పష్టంగా అర్థమైందన్నారు. అధికార పార్టీకి 1243 ఓట్లు వస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు 1301 ఓట్లు వచ్చాయన్నారు. గ్రామాల్లో లోకల్ రాజకీయాలను బట్టి ఎన్నికలు జరుగుతాయన్నారు. కోటకందుకూరు నుండే ఎమ్మెల్యే పతనం ప్రారంభమైందని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరింత ఎక్కువగా పెరుగుతాయన్నారు. రానున్న రోజుల్లో వైసిపి నుండి టిడిపిలోకి రావడానికి ఎంతో మంది సిద్ధంగా ఉన్నారన్నారు. శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులకు ఆళ్లగడ్డ తో పాటు వారి సొంత గ్రామంలో రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆమె ఆధారాలతో సహా విలేకరులకు చూపించారు. రెండు నెలల్లో కోట కందుకూరును అభివద్ధి చేసి చూపిస్తానన్న మాట నిలబెట్టుకో వాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి

క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్, తదితరులు

మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పురపాలక సంఘం మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం నాడు జై కిసాన్ పార్క్ నందు ఆహా క్యాంటిన్‌ను మునిసిపల్ కమిషనర్ పి. కిశోర్ ప్రారంభించారు. క్యాంటిన్ నందు పొదుపు సంఘాల మహిళలు శుచి శుభ్రతాతో తయారు చేసిన వంటకాలు ప్రజల అవసరార్థం ఇంటి వద్దనే తయారు చేసి ఆహా కాంటీన్ కియోస్క్ నందు సరసమైన ధరలకు అమ్ముతున్నట్లు పొదుపు సంఘాల మహిళలకు పేర్కొన్నారు. అలాగే అర్బన్ మార్కెట్ నందు పొదుపు మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకం కొరకు ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ మేనేజర్ మంజునాథ్ గౌడ్, కౌన్సిలర్ అబ్దుల్ హమీద్, ఎల్‌హెచ్‌స్పెషలిస్ట్ జిలానిబాషా, మెప్మా సిబ్బంది, టిఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ ఓబీలు, ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూమా

'జగనన్న కాలనీలో మౌలిక వసతులపై దృష్టి'

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో మౌలిక వసతులను కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ కిషోర్ అన్నారు. మంగళవారం వారు జగనన్న కాలనీలోని వీధి దీపాలు, ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీటి కులాయి ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రత్యక్షంగా పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ భాస్కర్ నాయుడు, హౌసింగ్ ఈఈ ఉమామహేశ్వర్, డిఇ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ అరుణ్ కుమార్, మున్సిపల్ ఏఈ డి.వి. కృష్ణ తదితరులు ఉన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్యాపిలి పట్టణంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు చిన్న సుంకయ్య వారి మిత్రులు కలిసి అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. బీసీ కాలనీలో గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న గంగప్ప (70) మంగళవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వెంటనే వారు వెళ్లి హిందూ సాంప్రదాయబద్ధంగా కార్యక్రమం నిర్వహించారు. గురుదత్త సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేశారు. చిన్న సుంకయ్య వారి మిత్ర బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోహన్,సంజీవ, చరన్, సంపత్,కాజా, ప్రసాద్, నారాయణ, రాము,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవా సంస్థకు విరాళం

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థకు కొప్పరపు రంగమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు కొప్పరపు మురళీ మోహన్ రూ.20000 విరాళాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు బాషాకి మంగళవారం అందజేశారు. దాతలు మాట్లాడుతూ సంస్థ చేసే సేవా కార్యక్రమాలు చూసి, వారిని అభినందిస్తూ, సంస్థ ఇలాగే మరిన్నీ కార్యక్రమాలని కొనసాగించాలని, సమాజం పట్ల తమ సేవా భావాన్ని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు అక్బర్, మల్లికార్జున, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని అన్ని సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలి ఎంపీడీఓ జీవి ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బెలుం, పెట్నికోట గ్రామసచివాలయాలను,ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయం సిబ్బంది విధులకు సమయానికి వచ్చి బయోమెట్రిక్ వేయాలని ఆదేశించారు. అనంతరం సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో ఆధార్ క్యాంప్‌లు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని చింతలచెరువు, మల్లెవేముల గ్రామాల్లోని సచివాల యాల్లో మంగళవారం ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లోని ప్రజల ఆధార్ అప్డేట్ చేసుకునే వీలును కల్పించారు. ప్రజలు వారివారి ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్, ఇతర సేవలకై ఆధార్ క్యాంపు ఏర్పాటు చేశామని ఎంపీడీవో మహబూబ్ దౌలా తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు స్వప్న,రాజశేఖర్ లు, ఆయా సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కొండచిలువ హతం

ప్రజాశక్తి - కొత్తపల్లి

దట్టమైన అడవుల్లో ఉండాల్సిన కొండచిలువ గ్రామంలోకి వచ్చి గ్రామస్తుల చేతిలో హతమైన సంఘటన కొత్తపల్లి మండలంలో చోటుచేసు కుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల గ్రామ శివారులో ఉన్న చెరువు గట్టు గట్టు సమీపంలో ఓ పాడు పడిన పాఠశాల భవనం వెనుక ఉన్న వెదురు తడికల కొట్టంలో పశువుల కోసం వేసిన గడ్డిలో నుంచి కొండచిలువ గ్రామస్థులకు కనబడింది. కొండ చిలువ పామును చూసిన గ్రామస్తులు భయాందోళనకు గురై రైతులు గ్రామస్తులు కలిసి కట్టెలతో చంపేందుకు ప్రయత్నించిన ఫలితం లేదు. అక్కడే ఉన్న కొందరు రైతులు గొడ్డలితో నరకగా తల మొండెం వేరయ్యాయి. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కొండచిలువ 6 అడుగులు ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు.

ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలో చిరంజీవి అభిమానుల సంఘం మండల అధ్యక్షులు ఆవుల నరసింహ ప్రతాప్ ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను జరిపారు. కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు జరిపారు. చిత్రసీమలో 150కిపైగా చిత్రాలను తీసి దేశంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరో అన్నారు. సినీపరిశ్రమలోనే కాకుండా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి ఎంతో మందికి రక్తం దానం చేసి ప్రాణదాతగా నిలిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానుల సంఘం సభ్యులు శ్రీధర్‌రెడ్డి, లక్ష్మణ్, జయవర్ధన్, భార్గవ్, ప్రణయ్ పాల్గొన్నారు.

బాలికల సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండల కేంద్రంలోని జడ్పి హైస్కూల్ నందు ఐసిడిఎస్ విద్యాశాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు-బాలికల సంరక్షణపై అవగాహన కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ అక్బర్ ఎలాంటి సమస్యలు ఉన్న దగ్గరలోనే పోలీస్ స్టేషన్ ఉందని100కు ఫోన్ చేయాలని, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీడీవో వాసుదేవ గుప్తా, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యకుమారి, అంగన్వాడి సూపర్వైజర్ కోమల, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ : భూమా

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే అని భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలపరిధిలో ని పులిమద్ది గ్రామంలో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి మిని మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి,పులిమద్ది గ్రామ టీడీపీ నాయకుడు పురుషోత్తం రెడ్డి,అమరేంద్ర రెడ్డి,మరియు రాంపల్లె రామిరెడ్డి, చలపతి,నంద్యాల మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, 1 వ వార్డ్ కౌన్సిలర్ నాగార్జున,భోగేశ్వర రెడ్డి,పెద్దకొట్టాల కొండా రెడ్డి,గుండి చెన్నయ్య, సుబ్బారాయుడు,వెంకటనాయుడు,కాశన్న,కొమ్మ హరి, భీమవరం వెంకటేశ్వ ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోత లేకుండా కరెంటు ఇవ్వాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి - పాములపాడు

విద్యుత్ సరఫరాలో కోతల వల్ల రైతులు సాగు చేసుకుంటున్న పంటలు ఎండిపోవుచుండడంతో రైతన్న తీవ్రంగా నష్టపోతున్నారనీ, ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించి ఆదుకో వాలని బిఎస్‌పి అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల స్వాములు డిమాండ్ చేశారు.మంగళవారం సబ్ స్టేషన్ ఎదుట బిఎస్‌పి ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ బోర్లు, బావులు కింద సాగుచేసిన పంటలకు నీళ్లు పెట్టుకునేందుకు విద్యుత్తు అంతరాయం కలిగిస్తోందని, పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని, కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.